# ఆకర్షణ శక్తి



– ప్రసాదార్క

మా ఊరి నిండా ఇప్పుడు లేడీస్ టైలర్లు ఎక్కువై పోయినారు. అంటే ఆడవాళ్ళ గుడ్డలు ఆడవాళ్ళే కుడ్తారన్నమాట. ఆడవాళ్ళ గుడ్డలంటే ఏముంటాయి ముఖ్యంగా రవికెలు - లంగాలు - బ్రాసరీలు - ఇప్పుడు కంపెనీ బ్రాసరీలు వచ్చిన తర్వాత నాటు బ్రాసరీలు వాట్టం లేదు చాలా మంది. ఇక నైటీలు - చీరలకు అంచులు - చీరలకు ఎంబ్రాయిడరీలు - ఇలా... ఇలా... ఇలా... వుంటుంటాయి.

ఇలా ఇంత సడన్‌గా ఇన్ని లేడీస్ టైలర్లు ఎందుకు పుట్టకొచ్చాయో మాకెవ్వరికీ అర్థం కాలేదు. అందులోకి సభ్యతగల ఆడవారు తమకు కావలసిన గుడ్డలు కుట్టించుకొంటున్నారా? లేదా? అని ఆలోచించాం! ఏ వీథికి ఆ వీథికి ఒక్కో లేడీస్ టైలరు వుంటం వలన - ఏ వీథి వారు ఆ వీథిలోని టైలరు దగ్గరకే రావాలి కదా! అలా రావటం లేదు. ఈ వీథిలోని ఆడవారు మరో వీథిలోని లేడీ టైలర్ దగ్గరకు వెళ్తున్నారు. అలాగే ఇంకో వీథిలోనున్న ఆడవారు ఈ వీథిలో లేడీ టైలర్ దగ్గరకు వస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతున్నది? దీనివెనకగల రహస్య మేమిా? అని మా బృందం ఆలోచన చేసింది. మాలో ఆడపిల్లలా వుండే ప్రసాద్‌కు వేషం వేసి, మరో వీథిలోని లేడీ టైలర్ దగ్గరకు పంపాం జాకెట్టు కుట్టించుకు రమ్మని.

పోగానే ఆ అమ్మాయి అడిగిందట ప్రసాద్‌ను 'మిాదే వీథి' అని.

వీడు ఒట్టి పోకిరి వెధవ. 'ఈ వీథి కాదు' అన్నాట్ట గొంతు మార్చి. 'ప్రక్క వీధా!' అందట ఆ అమ్మాయి.

'కాదు - మెరక వీథి అన్నాట్ట' వీడు.

'ఈ వూళ్లో మెరక వీథి వుందా? ఎక్కడో రాజమండ్రిలో వుందని విన్నాను...' అందట ఆ పిల్ల.

'వోసి నీ జిమ్మడ' అని అనుకొని- 'నా జాకెట్టుకూ నా వీథికి ఏం సంబంధం-'' అని నిలదీశాట్ట!

దానికా అమ్మాయి 'ఓసి! పిచ్చి అమ్మాయి! ఏ వీథో చూడాలి. వారు నా ఖాతాదారులు కాకపోతే నీ జాకెట్టు చాలా బాగుంటుంది. మగవారి చూపులన్నీ నీ జాకెట్టు పైనే వుంటాయి. నా ఖాతా దారులుంటే నీ జాకెట్టు ఓ గోను సంచి మాత్రమే అవుతుంది!' అన్నదట.

'అంటే!' అన్నాట్ట అమాయకంగా మా ప్రసాద్ దాని చెయ్యిపట్టుకొని

చెయ్యి విదలించుకొని 'ఎయిడ్స్‌వుందని తెలియదా!' అని 'నీవు గాంధీ రాస్తాలో వున్నావనుకో - నీ జాకెట్టు బావుంటే నీలో ఆకర్షణ శక్తి పెరుగుతుంది కదా! ఇప్పుడు నీ వీథిలో అందరికీ నేను బాగా కుట్టాననుకో ఆకర్షణ శక్తి అంతా పంచుకొంటారు. అలా కాకుండా అందరికీ చెడగొట్టి, నీకొక్క దానికే బాగా కుట్టాననుకో ఆకర్షణ శక్తి అంతా నీకే కదా! మిగతా వారందరూ కుళ్లి కుళ్లి ఏడుస్తారు కదా!' అందట!

'ఏమిటా శక్తి - పంచుకోవటం ఏమిటీ - నా కొక్కదానికే రావటమేమిటీ?' అని అడిగాట్ట ప్రసాద్!

ఆ అమ్మాయి ఆరిందానిలా నవ్వి ప్రసాద్ కొలతలు తీసుకొంటూ 'మిా కొలతలన్నీ బావున్నాయి. మిా వీథి వీధంతా మూర్ఛపోవాలి మిా జాకెట్టు చూసి - మిా జాకెట్టు చూసి అంతా నా దగ్గరకే వస్తారు. వాళ్లవి అన్నీ చెడగొడతాను. జాకెట్టుకు రెండేసి రూపాయిలు ఇవ్వాలి' అందట!

అమ్మ దీని రహస్యం పాడుగానూ! ఆడవాళ్ళ వీక్‌నెస్ మిాద ఎంత అందంగా దెబ్బకొడ్తున్నారు! ఒక వీథిలో జాకెట్టు ఒకటే బావుంటుంది. అన్ని చెడి పోతాయి. చెడిపోయిన జాకెట్టుకు రెండు రూపాయిల చొప్పున ఆకర్షణశక్తిగల జాకెట్టు ఇచ్చుకోవాలి. చెడి పోయిన జాకెట్లు వాళ్ల తమ జాకెట్లు అందం కోసం వేరే వేరే వీథులకు పోక తప్పడం లేదు. ఆ వీథిలోని వారు ఈ వీథిలోకి ఈ వీథిలోని వారు ఆవల వీథిలోకి తమరెవరో తెలియని లేడీ టైలర్ చేత కుట్టించుకోవాలి ఆకర్షణశక్తి గల జాకెట్టును - అదీ వీళ్ళ డిమాండ్‌కు కారణం! అని ఆలోచిస్తూ రసాయనిక చర్యకు లోనైనాడు మా ప్రసాద్!

అంతే! కొలతలు తీసుకొంటున్న ఆ పిల్ల కెవ్వున అరచింది!

ప్రసాద్ ఒక్క అంగలో బయటపడి - పరుగు లంకించుకొని మా దగ్గరకు చేరాడు!

# మోదన



ఏకాంతంగా ఎన్నిసార్లు
నీ మురళీ గానం వినాలని
నీ జ్యోతిర్లేఖ కళ్ళల్లో పొదువుకోవాలని
దిగం చలాల వరకూ
చీకట్లో వెదుక్కుంటూ - నా
ఆత్మను కర్పూరపు టారతిగా
వెలిగించుకుంటూ
వెతుక్కుంటూ-
నీ చుట్టూ అల్లుకు పోయే
తలపు తీగల్ని బలవంతంగా నా వేపు
లాక్కుంటూ, అంతలోనే
ఆశగా ఎదురు తెన్నులు చూస్తూ
ఆకులు రాలుస్తూ చిగురుస్తూ
పువ్వులు పూస్తూ......
ఎలా చెబితే అర్థమవుతుంది.
ఈ అలగా జనానికి -
ఏం చేస్తే పెడర్థాలు మానేస్తారు
పశుతృష్ణ ఒక్కటే తెలుసు వీళ్ళకి
అంగాల పొందికే
పదుచు దనమన్న నమ్మకం
అవయవాలే మనుషులన్న ధీమా
పోనీలే వానర దశ అనుకుంటే
దోవచుట్టూ ముళ్ళకంచె పేరుస్తున్నారు
దుర్గంధం వాడవాడలా పరుస్తున్నారు
రా! ముళ్ళ గుంటల నేలను విడిచి
కుళ్ళిన గాలిని వదిలి
సంకెళ్ళను త్రెంచుకుని
సూర్యకిరణం మార్గం పట్టాలి
మోదన తరణి చేరాలి
కలిసిన అంతః కరణలకు
కాంతి తప్ప
కాలం లేదు చీకటి లేదని
తెలియజెప్పాలి

ఆంగ్లమూలం
'శ్రీనివాస్ గాయత్రిపోలు'
తెలుగుసేత - 'అపార'


రావినూతల సువర్ణాకన్నన్
నవల
గాలిగోపురం
త్వరలో ప్రారంభం